నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 08 డిసెంబర్ 2024 | పేజీలు 8

## అవినీతిని ప్రశ్నించినందుకు పాత్రికేయునికి బెదిరింపులా !




**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో విద్యుత్ శాఖలో కొంత మంది ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వరుసగా 'సూర్య' దినపత్రికలో కథనాలు ప్రచురితమవుతున్నాయి. అయితే ఆ వార్తల విషయంలో కావలి డివిజనల్ ఆఫీసు ఏడీ రవికుమార్ రెడ్డిని 'సూర్య' ప్రతినిధి వివరణ అడగడానికి వెళ్ళగా, అక్కడ ఏడీతో మాట్లాడుతున్న సమయంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న వసంతరావు పాత్రికేయునిపై దురుసుగా ప్రవర్తించారు. ఇదేమని అడగ్గా.. నీ గురించి అంతా తెలుసు.. అంటూ ఏఈ వసంతరావు బెదిరింపు ధోరణితో వ్యవహరించడంతో అక్కడ కాసేపు పాత్రికేయునితో వాదోపవాదాలు జరిగాయి. సాక్షాత్తు విద్యుత్ శాఖ ఏడీ రవికుమార్ సమక్షంలో ఈ తతంగమంతా జరిగింది. విద్యుత్ శాఖలో కొంత మంది ఉద్యోగులు చేసిన అవినీతికి కావలి అడ్డా కేరాఫ్‌గా మారింది.

సాయిధ దళాల పతాక దినోత్సవ నిధికి
## విరాళాలు అందజేయాలి
**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని మొదటి విరాళాన్ని కలెక్టర్ శనివారం హుండీలో వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు పతాక దినోత్సవం స్టిక్కర్ను కలెక్టర్ షర్టుకు అలంకరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్‌సీసీ క్యాడెట్లతో ముచ్చటించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. సాయుధ దళాల పతాక దినోత్సవం 1949లో ప్రారంభించబడిందని, అలాగే ఫ్లాగ్ ఫండ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్స్ సర్వీస్ మెన్, క్షతగాత్రులైన సోల్జర్స్ కోసం ఈ ఫండ్ వాడటం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. గత ఏడాది జిల్లాలో ఎక్కువ మొత్తంలో ఫ్లాగ్ ఫండ్ సమకూరిందని, అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతిలో ప్రతి ఒక్కరూ అందజేయాలన్నారు. గత ఏడాది విద్యాసంస్థలు, మెప్మా డీఆర్‌డీఏలోని స్వయంశక్తి సంఘాల మహిళలు పెద్ద మొత్తంలో అందించారని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా సేకరించాలన్నారు. అంతకుముందు మాజీ సైనికులు, అధికారులు ఎన్‌సీసీ క్యాడెట్లు నగరంలో ర్యాలీ నిర్వహించి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సైనిక సంక్షేమ అధికారి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే.. రేపటి భవిష్యత్తు

- కెఎన్‌ఆర్ మున్సిపల్ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
- ముఖ్యఅతిథులుగా ఎంపీ వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 45 వేల పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించడం రికార్డు
- విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం శుభ పరిణామం
- కెఎన్‌ఆర్ పాఠశాల అభివృద్ధికి ఎప్పుడూ సహకారం అందిస్తాం
- ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు రూరల్ బీవీ నగర్‌లోని కెఎన్‌ఆర్ మున్సిపల్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేకు విద్యార్థులు హర్షధ్వానాల మధ్య కరతాళ ధ్వనులతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై నుంచి విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ, ఎమ్మెల్యే ప్రసంగించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేఎన్‌ఆర్ మున్సిపల్ స్కూల్‌లో జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో తొలిసారిగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో

-మిగతా 2లో

ఉపాధ్యాయులను గౌరవించండి
## తల్లిదండ్రులను ప్రేమించండి
**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




**కోవూరు, మేజర్‌న్యూస్ :** మెగా టీచర్ - పేరెంట్స్ మీట్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకై కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా విద్యార్థినుల సందేశాత్మక గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలను

-మిగతా 2లో



తల్లిదండ్రుల ఉపాధ్యాయుల
## సమన్వయంతోనే అభివృద్ధి
**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా పురోభివృద్ధి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం నెల్లూరు దర్గామిట్టలోని డీసీఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి కలెక్టర్ ఆనంద్ హాజరయ్యారు. తొలుత జిల్లా విద్యాశాఖధికారి బాలాజీ రావుతో కలసి తల్లిదండ్రులతో సమావేశమైన తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించారు. ఉపాధ్యాయుల ద్వారా

-మిగతా 2లో

మీ పిల్లల భవిష్యత్తు కోసం..
## మీ సహకారం
**డిప్యూటీ కలెక్టర్ మురళి**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం జలదంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్‌గా డిప్యూటీ కలెక్టర్ మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్‌గా ఎంఈఓ శ్రీధర్, ఎంపీడీవో బ్రహ్మయ్య, ప్రధానోపాధ్యాయులు మల్యాద్రి, విద్యా కమిటీ చైర్మన్ సుందరయ్య, వైద్యాధికారి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి

-మిగతా 2లో

# విద్యతోనే కుటుంబ అభివృద్ధి

- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల బంధం కోసమే మెగా పేరెంట్స్ మీటింగ్
- గండిపాలెం గురుకుల పాఠశాలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యతోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని, విద్యతోనే కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం గండిపాలెం గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా సరస్వతి దేవి పూజ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ కోసం ఏర్పాటు చేసిన మోడిటర్‌ను ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ఉల్లాసంగా అహ్లాదకరంగా పేరెంట్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులపై శ్రద్ధ చూపేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు తల్లి దండ్రులు ఆత్మీయ సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో.. అదేవిధంగా జిల్లాలో 2604 పాఠశాలల్లో జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమన్నారు. పిల్లలు కష్టపడి చదువుకొని లక్ష్యాన్ని చేరుకొని జీవితంలో ఎదగాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లల చదువు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. కనుక సమిష్టి నిర్ణయాలతో విద్యార్థులు విజయం సాధించవచ్చన్నారు. విద్యతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పద్మ సర్పంచ్ గొల్లపల్లి కల్పనా, తహసిల్దార్ సుభద్ర, ఇన్చార్జ్ ఎంపీడీవో అప్పాజీ, ఎంఈఓ తోట శ్రీనివాసులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పరాజ్, అడుసమల్లి వెంకటసుబ్బయ్య, అడుసమల్లి వెంకటేశ్వర్లు, రెడ్డిబత్తిన నరసింహారావు ఉమసాయి, కిరణ్, శివకృష్ణ, రియాజ్, బొజ్జ నరసింహులు, గానుగపెంట ఓబులరెడ్డి, నల్లిపోగు నరసింహులు, సందని ఉదయగిరి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల
# సమన్వయంతోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం జరుగుతున్న తీరుతెన్నలను విచారించారు. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్‌పర్సన్ భార్గవితో పాఠశాల అవసరాల గురించి చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 2604 పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాన్నారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా పురోభివృద్ధికి తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యవసరమన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమన్వయం, సమిష్టి కృషితోనే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని, వారి మధ్య అనుబంధం కోసమే ఇటువంటి సమావేశాల ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలని ఉద్దేశంతో ఒకేరోజు, ఒకే సమయంలో తల్లిదండ్రుల విద్యార్థుల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థిని గమనించటం సాధ్యం కాదని తల్లిదండ్రులు ప్రతిరోజు కొద్దిసేపైనా వారి పిల్లలతో కలసి కూర్చుని వారి చదువుల గురించి, పాఠశాల పరిస్థితుల గురించి చర్చించాలన్నారు. తదుపరి ఇటువంటి పేరెంట్స్ మీటింగ్స్‌లలో ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థుల వెనుకబాటుతనం గురించి ఉపాధ్యాయులతో చర్చిస్తే ఆయా విద్యార్థుల్లో పెను మార్పు కనిపిస్తుందన్నారు. ఒకే రోజులో ఒకేసారి మార్పు సాధ్యం కాదని, నిదానంగా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టిందని, త్వరలో పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ ఇచ్చే విధానాన్ని తీసుకువస్తుందన్నారు. డీఈవో బాలాజీ రావు మాట్లాడుతూ.. సమాజ భాగస్వామ్యం పాఠశాలల అభివృద్ధికి ఆవశ్యకమన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వ్యామోహం వీడాలని ప్రభుత్వ పాఠశాలలను ఆదరిస్తేనే పేద ప్రజలకు విద్య చేరుతుందన్నారు. ఎంఈఓ మురళీధర్ సైబర్ మోసాల గురించి పిల్లలకు అవగాహన కలిగించారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు, స్థానిక కార్పొరేటర్ అహల్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించండి.. తల్లిదండ్రులను ప్రేమించండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దడే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య ప్రమాణాలు మెరుగు పరచడమే ఈ మెగా టీచర్ – పేరెంట్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. నిపుణుల సూచనలు సలహాలతో ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి కృషి చేస్తున్నారని మంత్రి నారా లోకేష్‌ని అభినందించారు. రేపటి ఆశతో ముందుకెళ్లడమే జీవనమని ఎటువంటి సమస్యలనైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవడమే జీవితమని ఆమె విద్యార్థినులకు హితోపదేశం చేశారు. ప్రతి విద్యార్థినిని సొంత బిడ్డలా ఆదరించించి నైతిక విలువతో కూడిన విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు ఏం బోధిస్తున్నారు.. పిల్లలు ఏం చదువుతున్నారు.. అనే విషయాలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. కోవూరు బాలికల పాఠశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం కొడవలూరు మండల గ్రామీణ నీటి సరఫరా సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న హరితను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని విద్యార్థినులను కోరారు. ఇదే పాఠశాలలో గత సంవత్సరం చెవిటి, మూగ అయిన సమీరా అనే విద్యార్థిని 10 తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం వెనుక ఆమె తల్లి హసీనా కృషి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. సమీరా, ఆమె తల్లిని సన్మానించారు. వైకల్యాన్ని జయించి చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సమీరా ఉన్నత విద్యా ఖర్చులను వీపీఆర్ ఫౌండేషన్ భరిస్తుందని సభ ముఖంగా హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మాభిమానాతో జీవించడం అలవర్చుకోవాలని హితవు పలికారు. సెల్‌ఫోన్లకు బానిసై చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థినీ విద్యార్థులు వందకు వంద శాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ అనూష, మండల పార్టీ అధ్యక్షుడు ఇంత మల్లారెడ్డి, కోవూరు సర్పంచ్ విజయ, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపీపీ పార్వతి, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిత్యానంద బాబా, ఎంఇఓ రహీం, హెచ్ఎం ఝాన్సీ లక్ష్మి, టీడీపీ జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పాఠశాల స్థల దాతలు పచ్చిపాల రామకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున రెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## మీ పిల్లల భవిష్యత్తు కోసం.. మీ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. ఈ పాఠశాల ఆవరణం చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో ఇంత మంది విద్యార్థులు ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు మంచి విద్యను, ప్రోత్సాహాన్ని అందిస్తూ.. 500పైన మార్కులు వచ్చేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మిడ్‌డే మీల్స్‌ను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారికి నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. చివరగా వైద్య శిబిరాన్ని పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను వైద్యాధికారి శ్రీనివాసులును అడగగా విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలతోపాటు, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేస్తున్నామని వైద్యాధికారి శ్రీనివాసులు డిప్యూటీ కలెక్టర్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వైస్ సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి, జలదంకి ఎస్ఐ లతీఫునిషా, కో–ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ నాగ గాయత్రి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, లక్ష్మీరెడ్డి, హరి, నారపరెడ్డి, మద్దుల మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే.. రేపటి భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)




మీటింగ్ నిర్వహించడం ఒక రికార్డని ప్రశంసించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం చాలా అవసరమని, దీని ద్వారా పిల్లలు ఏం చేస్తున్నారు, ఎలా చదువుతున్నారు, వారిలో ఉన్న టాలెంట్ ఏంటి అని గుర్తించగలుగుతారని చెప్పారు. పిల్లల బాధ్యత బడిలో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. తప్పకుండా విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్.. విద్యార్థులు పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేవిధంగా ప్రోత్సహిస్తుందని భావిస్తున్నామన్నారు. పిల్లలు కష్టపడి చదువుకుని తమ కాళ్ల మీద తాము నిలబడి జీవితంలో పైకి రావాలన్నారు. పేరెంట్ – టీచర్ – స్టూడెంట్స్ అందరూ సమన్వయంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కెవిఆర్ పాఠశాల అభివృద్ధికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, ఎలాంటి సహాయం కావాలన్నా తప్పకుండా తనను సంప్రదించాలని స్పష్టం చేశారు. పిల్లలతో కలిసి ఉండటంలో ఉన్న ఆనందం.. పార్లమెంట్‌లో ఎంపీలతో ఉన్నా కూడా రాదన్నారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు సమకూరి విద్యా ప్రమాణాలు పెరిగి రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో కెవిఆర్ పాఠశాలకు ప్రత్యేక ప్రాధాన్యముందని, ఈ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి పాఠశాలను అగ్రగామిగా నిలపాలని సూచించారు. ఎంపీ వేమిరెడ్డి గారికి ఈ పాఠశాలతో ప్రత్యేక అనుబంధం ఉందని, 2015లో రూ.3 లక్షల సొంత నిధులు విరాళం అందించి పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టిడిపి ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జనసేన జిల్లా నాయకులు నూనె మల్లిఖార్జునయాదవ్, 22వ డివిజన్ కార్పొరేటర్ విజయభాస్కరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్, సమగ్ర శిక్ష పీఓ ఉషారాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని ఏఎస్ పేట మండలంలో అన్ని పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోనికావలి ఎడవల్లిలో హెచ్‌ఎం ఓ.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ బి.పద్మజారెడ్డి, ఎంపీడీవో ప్రసన్నకుమారి, చిరమణా పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి రాణి, సర్పంచ్ ధనమ్మ, ఎస్ఎంసి చైర్మన్ పాండురంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసినకోలాటం ఎంతో ఆకర్షించింది అలాగే మహిళలకు రంగవల్లులు పోటీలు పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్న భోజనంలో గ్రామ టిడిపి నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు పలువురు ఉపాధ్యాయులు స్వీట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏఎస్పేట మండలంలోని కావలి ఎడవల్లి జడ్పీ హైస్కూల్ను గుర్తించడం సంతోషమన్నారు. అలాగే పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలను తన కుమార్తె ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా 10వ తరగతిలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు గత మూడు సంవత్సరాలుగా ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు ఎంఈఓ జ్యోతి సాయి ప్రసాదులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిరమణ జడ్పీ హైస్కూల్లో ఏఎస్ పేట ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ కె.శ్రీధర్ నాయుడు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు దాతలు కంచర్ల శేషయ్య నాయుడు ట్రస్ట్ తరఫున శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థుల అభ్యసన స్థాయిల గురించి ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. తల్లిదండ్రులకు రంగవల్లులు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు అనంతరం తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా రుచికరమైన భోజనం పెట్టారు ఉర్దూ పాఠశాలలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం పాఠశాలల హెచ్‌ఎంల ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశం



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలోని 57 పాఠశాలలో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్లు, ఎస్ఎంసి సభ్యులు, విధ్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి సహకార దాతలు పూర్వవిధ్యార్థులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల విద్యాశాఖ అధికారిని-2 జి.విజయ రత్నం జడ్పిపిహెచ్‌ఎస్ మండలంలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్‌గా పాల్గొనడం జరిగింది. ఆదేవిదంగా డిప్యూటీ సీఈవో, జడ్పీ నెల్లూరు జె.మోహన్ రావు, దగదర్తి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, దగదర్తి ఎంఈఓ ఎం.భాస్కర్ జడ్పిపిహెచ్‌ఎస్ దుండిగం, చెన్నూరు ఎస్సీ-2 పాఠశాలలను సందర్శించారు. ఈ మెగా ఆత్మీయ సమావేశానికి తల్లిదండ్రులు అందరూ హాజరై విద్యార్థుల విద్య ప్రగతిపై చర్చించారు. డిప్యూటీ సీఈవో, జడ్పీ నెల్లూరు జె.మోహన్ రావు మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశానికి చేసిన ఏర్పాట్ల పై సంతోషం వ్యక్తం చేస్తూ, చదువులో వెనుకబడిన విధ్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించి వారికి అదనపు తరగతులు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విధ్యార్థులు మంచి విలువలని కలిగి చెడు వ్యసనాల నుండి దూరంగా ఉండాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు నిరోదం, 10వ తరగతి విధ్యార్థుల కోసం వంద రోజుల కార్యక్రమం మొదలగు విషయాలపై విధ్యార్థులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో దుండిగం ప్రధానోపాధ్యాయులు జి.ప్రకాశం బాబు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్, సభ్యులు, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ డేలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మరొక నూతన వినూత్న బ్రతకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నుఏర్పాటు చేయాలని వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి ముసునూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీచర్స్- పేరెంట్స్ డేకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మొదటిగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలుగు తల్లి విగ్రహానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకారాన్ని అందిస్తానని నారా లోకేష్ ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45వేల పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలు బోధిస్తున్నారని అడిగి తెలుసుకునేందుకు ఇదొక మంచి




అవకాశం అని, తల్లిదండ్రులు పిల్లల చదువు బాధ్యత తీసుకోవాలని పిల్లలు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించి మంచి భవిష్యత్తును పొందాలని అన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాలను అగ్రగామిగా నిలపాలని తెలిపారు. పేరెంట్- టీచర్ -స్టూడెంట్స్, సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహ సహకారంతో నడపాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం కాలానికి కావలి నియోజకవర్గం లో సొంత నిధులతో అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండ బిట్రగుంట పాఠశాలలో ఆత్మీయ సమావేశం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల ప్రజా పరిషత్ కొండ బిట్రగుంట ప్రాథమిక పాఠశాల నందు శనివారం ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతిపై చర్చించి భవిష్యత్తుకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనతరం విద్యార్థుల ప్రగతికార్డులను పంపిణీ చేసి పిల్లలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలలో బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత రావి రంగయ్య వారి సోదరుడు టీడీపీ నాయకులు రావి చిన్న పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం డొక్కా సీతమ్మ పౌష్టికాహార పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి జెడ్ ప్రవీణ్ కుమార్ సహోపాధ్యాయిని డేగా. విజిత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.మధు, వైస్ చైర్మన్ యు.కౌసల్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో మెగా పేరెంట్ టీచర్ సమావేశం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో శనివారం పలు పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానంగా మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు పలు విద్యా సామాగ్రిని అందజేశారు. అంతేకాకుండా విద్యార్థులకు విద్య పట్ల పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులతో వారి విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని తెలియజేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ సమావేశానికి స్థానికంగా ఉండేటటువంటి జనసేన టిడిపి నాయకులు కూడా పాల్గొని విద్యార్థులకు పలు సందేశాలు ఇచ్చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10న జాబ్మేళా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయింట్ ఆఫీస్, సీడాప్ల ఆధ్వర్యంలో ఈనెల 10న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.నారాయణస్వామి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాను హీరో మోటర్ కార్పొరేషన్ లిమిటెడ్, అక్సలెంట్ ఫార్మా సైన్స్, ఇన్నోవోసర్స్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. పది, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. ధ్రువపత్రాలు హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9177824585, 9491284199 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పోలీసుల అదుపులో నిందితుడు.?

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భార్యను కత్తితో పొడిచి దారుణంగా చంపి పరారీలో ఉన్న భర్త మస్తాన్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. ఈనెల 3న పట్టణంలోని కావలి మార్గంలో గల ఎస్టీ కాలనీలో భార్య ఇందిరను కత్తితో పొడిచి మస్తాన్ హత్య చేసి పరారయ్యాడు. అప్పటి నుంచి పోలీసులు అతని అచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరుణంలో శనివారం దుత్తలూరు మండలం వెంకటంపేట గ్రామ సమీపాన గల ఆటవీ ప్రాంతంలో నిందితుడు సంచరిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకొన్నట్లు తెలిసింది.

ఆస్తులు విక్రయించేందుకు..

# రాష్ట్ర ప్రభుత్వం లిక్విడేటర్‌ను నియమించాలి

## బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆస్తులు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లిక్విడేటర్ను నియమించాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు మూలపేట నెక్లెస్ రోడ్ వద్ద సిరిగోల్డ్ బాధితులు సమావేశమై తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పెద్దలను కలవాలని నిర్ణయించుకున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల దృష్టికి సిరి గోల్డ్ బాధితుల సమస్యను తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు. సిరి గోల్డ్ అగ్రో ఫారం లిమిటెడ్ కంపెనీ ప్రజల వద్ద నుండి డబ్బులు కలెక్ట్ చేసి బోర్డు తిప్పేసింది. సిఐడి డిపార్ట్మెంట్ యాజమాన్యంపై కేసులు నమోదు చేసింది ఆస్తులను 11 సంవత్సరాల క్రితం స్వాధీనం చేసుకుంది. సిరిగోల్డ్ ఏజెంట్లు అప్పుల బాధతో ఇప్పటికి 15 మంది మరణించారు అనేకమంది సొంత ఇల్లు వదిలి బయట ప్రాంతాలలో జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులను వెలకట్టి బాధితులకు పరిహారం అందించేందుకు లిక్విడేటర్‌ను అపాయింట్ చేయవలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేత ఆస్తులు విలువ కట్టేందుకు కోటను ప్రభుత్వంలో లిక్విడేటర్‌ను అపాయింట్ చేయించవల సిందిగా సిరి గోల్డ్ బాధితులు ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిరి గోల్డ్ బాధితులు నాగేశ్వరరావు కృష్ణ చింత గింజల సుబ్రమణ్యం శ్రీనివాసులు వెంకటయ్య జమ్ము శ్రీనివాసులు సుజాత శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి గ్రస్తురాలకు రూ.10వేలు ఆర్థికసాయం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఒక్కరూపాయి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో ట్యాక్సీ డ్రైవరుగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్న క్రిష్ణ భార్యకు క్యాన్సర్ వ్యాధి రావడంతో ఆ కుటుంబానికి సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ 10 వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ బాలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్‌గా వెళితే వచ్చే డబ్బులతోనే తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్నాడని తెలిపారు. ఇటీవల అత ని భార్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెను ఆసుపత్రిలో చూపిం చేందుకు కూడా ఆర్థికస్తోమత లేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. షేక్ అన్వర్ బాషా 'సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్' అను సంస్థను ఏర్పాటు చేసినట్లు తన మిత్రుడు ఒకరు చెప్పడంతో అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవేశపెట్టిన 'ఒక్కరూపాయి' కార్యక్రమానికి చలించి అన్వర్ బాషాకు ఫోన్ చేసి తనయొక్క సమస్యను విన్నవించుకోగా.. అతను మన గ్రూప్‌లోని సమస్యను చెప్పుకోమని చెప్పగా తన సమస్యను చెప్పుకున్నారని తెలిపారు. నెల్లూరు, మైదుకూరు, ఒంగోలు డివిజన్లకు సంబంధించిన డ్రైవర్ అసోసియేషన్ ఇన్చార్జిలు ఉబ్బరపు సుబ్బయ్య, మూర్తి, షేక్ మొయి నుద్దీన్లు స్పందించి డ్రైవర్ మిత్రులకు సమస్యను షేర్ చేయగా అందరూ తమ తమ సహాయసహకారాలు అందించి డ్రైవర్ క్రిష్ణ భార్య చికిత్సకు సహకరించడం జరిగిందని చెప్పారు. సొంత కుటుంబీకులే సాయంచేయని రోజులైనప్పటికీ ఒక్క ఫోన్ తోనే స్పందించి తమవంతు సాయంచేయడం అభినందనీయమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వున్నటువంటి డ్రైవర్లకు, ముఖ్యంగా సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ సంస్థకు తన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని డ్రైవర్ క్రిష్ణ సంస్థకు తెలియజేశారు. అదేవిధంగా ఈ ఒక్క రూపాయి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహాయసహకారాలు అందించాలని, అలాగే అనారోగ్యంగా వున్న ఎంతోమంది డ్రైవర్లకు తమవంతు సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలబడాలని ఈసందర్భంగా తెలియ చేశారు. ఈ సమావేశంలో మైదుకూరుకు చెందిన డ్రైవర్ అసోసియేషన్ నాయకులు లింగమూర్తి, నెల్లూరుకు చెందిన షేక్ మొయినుద్దీన్, నెల్లూరు డ్రైవర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 100 మంది ఎంపిక



**వివవలూరు, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకుల కొరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో ఐదు పంచాయతీలకు చెందిన 100 మంది ఎంపికైనట్లు మండల టీడీపీ కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చెముకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న మంచి ఉద్దేశంతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ జాబ్ మేళాని నిర్వహించిందన్నారు. ఇందులో మండలంలోని గాజులదిన్నె, వావిళ్ళ, దంపూరు, విడవలూరు, పార్లపల్లి, గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా వారిలో వంద మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, టీడీపీ నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## దుప్పట్లు పంపిణీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అవసరమైన వారికి తగు విధంగా స్పందించి పదిమందికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జలదంకి పంచాయతీ పరిధిలోని నెహ్రూ నగర్‌లోని పేదలకు బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్దే శ్రీనాథ్ రెడ్డి దుప్పట్లు అందచేశారు. ఈ సందర్భంగా వద్దే శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. కష్టకాలంలో నిరంతరం సహాయపడుతున్న శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఛారిటీ అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి మాట్లాడుతూ.. చిడిపోతు కృష్ణ కుమారి జ్ఞాపకార్థం. ప్రవాస భారతీయులైన పెనికలపాటి రామకృష్ణ, వారి సతీమణి అనిత, కొత్త పల్లి కిరణ్, కవిత, చిడిపోతు పాపయ్య (రిటైర్డ్ హెడ్మాస్టర్) సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముడి కిషోర్ రెడ్డి, చారిటీ నిర్వాహకులు అళహరి పద్మావతి, సునీత, తొట్టెంపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి ఎస్సీ-1 పాఠశాలలో..

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మొదటిగా విద్యార్థి తల్లిదండ్రులకు, ఎస్ఎంసి సభ్యులకు విద్యార్థులు తయారు చేసిన కాగితాల బొకేలతో ఆహ్వానించారు. విద్యార్థి తల్లిదండ్రులకు ప్రోగ్రెస్కార్డు అందించి వాటిపై చర్చించారు. అనంతరం తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు కొంగి రమణయ్య, ఎస్ఎంసి చైర్పర్సన్ రాగి అనూష, డోనర్ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ సుభాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఎస్‌వి పాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశం నందు విద్యార్థుల ప్రగతిని చర్చించి భవిష్యత్తుకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థుల ప్రగతి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, పాఠశాల చైర్మన్ అన్నంగి నరేష్, తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య,పెయ్యల సీనయ్య, జ్యోతి, పాఠశాల విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీసీ పాలెంలో పేరెంట్స్, టీచర్స్ డే కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరొక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఒకేసారి రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. వారి ఆదేశాల మేరకు కావలి రూరల్ మండలం టీసీ పాలెంలో ఎంపీపీ విద్యార్థుల టీచర్స్ - పేరెంట్స్ డే ను తోటి ఉపాధ్యాయుని పద్మావతితో కలిసి హెడ్మాస్టర్ ఎం.కువల కుమారి ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలువెలా చదువుచున్నారు. తమ పిల్లల గురించి పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే తమ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏ విధంగా మీకు పాఠాలు పాఠాలు బోధిస్తున్నారుఅని విద్యార్థులను వారి తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల బాత్రూమ్స్ని, మంచి నీటి సౌకర్యాన్ని పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిస్థితులను ఉపాధ్యాయులను పేరెంట్స్- టీచర్స్ దేకు హాజరైన వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు సంక్షిప్త భోజనంలో పాల్గొన్నారు. ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# కేజీబీవీలో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

## పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ అశోక్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆత్మకూరు బిఎస్ఆర్, హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ షకీలా, ఎంపీపీ బి.పద్మజారెడ్డి, ఎంపీడీవో ప్రసన్న కుమారి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఏ.సైదులు, పూర్వ విద్యార్థులు, దీప, పవిత్ర, కళ్యాణి, ఎస్ఎంసి చైర్మన్ సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మెగా పేరెంట్స్, టీచర్స్, ఆత్మీయ సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్, పరిశీలించారు. ఈ మేరకు విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా మాట్లాడుతూ.. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని సూచించారు. చదువులో ఎలాంటి సందేశాలు ఉన్న ఉపాధ్యాయులు వద్ద అడిగి తెలుసుకోవాలని, అలాగే బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని మీ ఆశయాలను మీ తల్లిదండ్రులు కళలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధ నేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ స్థాయి వాలీబాల్ పోటీల ఎంపికలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జేఎన్టీయూఏ యూనివర్సిటీ అనంతపురం వారు యూనివర్సిటీ లెవెల్ స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, అబ్జర్వర్‌గా జేఎన్టీయూ ఏ యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగినట్లు తెలిపారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ.. ఈ ఎంపికల్లో అబ్బాయిలకు అమ్మాయిలకు వేరు వేరుగా ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎంపికలకు జేఎన్టీయూ యూనివర్సిటీ పరిధిలో ఉన్న పలు ఇంజనీరింగ్ కళాశాల నుంచి వైయస్సార్, కర్నూల్, చిత్తూర్, అనంతపురం, నెల్లూరు జిల్లా నుంచి పోటీలలో పాల్గొనే అమ్మాయిలు 60 మంది, పోటీలలో పాల్గొనే అబ్బాయిలు 115 మంది పాల్గొన్నారని తెలిపారు. పోటీదారులలో అమ్మాయిలు నుంచి 12 మంది ప్లస్ నలుగురు స్టాండ్ బై గాను, అలాగే అబ్బాయిల కూడా 12 మంది ప్లస్ నాలుగు స్టాండ్ పైగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరు ఈ నెల 17'వ తేదీన కేరళ రాష్ట్రంలోని కేరళ యూనివర్సిటీలో జాతీయ స్థాయి వాలీబాల్ జట్టులో జేఎన్టీయూఏ అనంతపురం తరపున ఆడుతారని తెలిపారు. ఎంపికలకు న్యాయ నిర్ణీతలుగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, విక్రమ సింహ పురి యూనివర్సిటీలో ఫిజికల్ డైరెక్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, కావలిలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.జమాల్ వల్లి, నెల్లూరు జిల్లా అన్ని కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం మొదటిగా ప్రారంభోత్సవంకు అతిథులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి కుమారులు రామిరెడ్డి బాలసాకేత్ రెడ్డితోపాటు ఏవో ఆర్‌వి రమణారెడ్డి ఈ కార్యక్రమ కన్వీనర్ కే.లక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ ఏ.కిరణ్ కుమార్ అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం




**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి తల్లిదండ్రులు అండ్ ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఎంతో ఘనంగా నిర్వహించేమని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు చదువులపై శ్రద్ధ వహించాలని గౌరవ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నత పాఠశాలకు వస్తామని తెలియజేశారని, ఈ స్కూలులో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. స్కూల్ ఆవరణలో పేరెంట్స్‌కు ఆటల పోటీలు నిర్వహించి తగిన బహుమతులు అందజేశామని ఈ కార్యక్రమంలో కరకటి మల్లికార్జున పాటూరు రమేష్ ఇరువురు యోగానందరెడ్డి మయూరి సిద్ధార్థ బాబి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వమంగళం సినిమా షూటింగ్ ప్రారంభం



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కందుకూరు మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో నిర్మిస్తున్న విశ్వమంగళం చలనచిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం సినిమా తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర యూనిట్ వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విశ్వమంగళం చిత్రంలో నటిస్తున్న నటీనటులకు ఈ చిత్రం ద్వారా మంచి ప్రజాదరణ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా నిర్మించే కందుకూరు మీడియా ఫ్యాక్టరీ వారికి ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ అప్పారావు, చీదెళ్ల వేణు, చిత్ర దర్శకుడు సల్మాన్, ఇతరులు పాల్గొన్నారు.

## మునిగిన వరి నాట్లు.. నష్టపోయిన రైతులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండలంలోని చిరమణ గ్రామంలో సుమారు 50ఎకరాలు మేర వరి నాట్లు వర్షాల కారణంగా నీట మునిగాయి. అలాగే హసనాపురం చెరువు అలుగు ఎత్తు పెంచడంతో సమీపంలోని కాటూరు జనార్దన్‌రెడ్డి అనే రైతుకు చెందిన సుమారు మూడు ఎకరాల వరి నాట్లు పూర్తిగా నీట మునిగి నష్టపోయినట్లు వాపోయారు. అలాగే చుట్టుపక్కల ఉన్న రైతులకు చెందిన పొలాల్లో వరి నాట్లు నీట మునిగి దెబ్బతిన్నాయని రైతులు పేర్కొన్నారు. దాంతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున జిల్లా అధికారుల స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులకు కోరుతున్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నాయుడుపాలెం గ్రామంలోకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి సూచనలు మేరకు పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ మాగుంట సతీష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరుకుంటున్నానని, విద్యార్థిని తల్లులకు ముగ్గులు పోటీ నిర్వహించి తగిన బహుమతులు అందజేయడం జరిగిందని, ఉపాధ్యాయులు కూడా పిల్లలపై శ్రద్ధ చూపి చదువులలో ముందుకు తీసుకుపోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అనూష మాగుంట సతీష్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుముడి గ్రామలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ప్రారంభించిన నెల్లూరు రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో అనేక విషయాలు చర్చించారు. మీటింగ్ అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు రంగవల్లుల, ఇతర ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అందరినీ ఆకట్టుకున్నవి మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్ అనంతరం అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వెలుగు ఏపీఎం రోస్ మేరీ, ములుముడి పంచాయతీ కార్యదర్శి వి.శివకుమార్, పాఠశాల హెడ్మాస్టర్ జోసఫ్, ములుముడి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వంశి, హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ తాటిపర్తి దేవిక తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గురుకుల పాఠశాలలో టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తల్లిదండ్రులు విద్యార్థులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యి మనబడి మాస పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు. సభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన ఉందని తెలిపారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అనుసంధానం చేయడమే మంత్రి లోకేష్ యొక్క ఉద్దేశమని తెలిపారు. పాఠశాల సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మిస్తామని, పాఠశాల ప్రాంగణంలో పిచ్చి చెట్లను, ఆ పరిశుభ్రంగా ఉన్న



ప్రదేశాన్ని సొంతం నిధులతో తక్షణమే తొలగిస్తామని ఎమ్మెల్యే ఆమె ఇచ్చారు తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాలలో ఏ సమస్య ఉన్న తను దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు

# నిర్వహించిన న్యాయవాదుల అసోసియేషన్




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో శనివారం మధ్యవర్తిత్వంపై న్యాయవాదుల అసోసియేషన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని న్యాయవాదులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ మధ్యస్థం పనిచేస్తుందని అలాగే కోర్టుకు వచ్చిన కక్ష దారులకు పార్టీల వారికి విడతల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి వారి మధ్య రాజీమార్గం చేయవచ్చునని తెలిపారు. ఈ మీడియేషన్ కార్యక్రమంలో న్యాయవాదుల పాత్ర కీలకంగా ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ తెలిపారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే.కాత్యాయని, స్పెషల్ మెజిస్ట్రేట్ పి.పరశురాం పాల్గొన్నారు. న్యాయవాదులు జి.రాజేంద్రప్రసాద్, టి.మల్లికార్జున, కెనడి, జగన్మోహన్, సిహెచ్ సునీల్, ఐ.సాయిప్రసాద్‌ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

# 100 రోజుల అవేర్నెస్ ప్రోగ్రాం మహిళా సాధికారత

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 100 రోజుల అవేర్నెస్ ప్రోగ్రాం మహిళా సాధికారత ఫ్రీ చైల్డ్ మ్యారేజ్ ఇన్ ఇండియా నినాదంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని హేన సుజనా ఆదేశాల మేరకు డిఆర్డిఏ ఆఫీస్ లో జిల్లా సమైక్య కార్యవర్గ సమావేశం నెల్లూరు వారి ఆదిత్య తన సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్.కె షహనాస్ బాల్యవివాహాలు అరికట్టాలి ఫ్రీ చైల్డ్ మ్యారేజ్ ఆఫ్ ఇండియా ప్రధానమంత్రి మోడీ పిలుపుతో జిల్లాలో బాల్య వివాహాలు నివారణకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని బాల్య వివాహాలు పూర్తిస్థాయిలో ఆపాలని అలాగే పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు పూర్తిస్థాయిలో నివారించాలని దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సఖి వారు అందించే సేవలు గురించి ఫోక్సో చట్టం గురించి పోక్సోకేస్‌కి గురి అయిన బాధితులకు అందించే కాంపెన్సేషన్ వివరాలు మహిళలు చట్టాలు, మహిళలు ఇక హింసను భరించకూడదని అలాగే పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు నివారణ చర్యలు రక్షణ నిరోధం అలాగే ఈ చట్టం సరిగా అమలు పరచాలంటే జిల్లా స్థాయిలో పదిమంది కన్నా ఎక్కువగా ఉన్న పని ప్రదేశాలలో లోకల్ కమిటీలు కచ్చితంగా ఏర్పాటు




చేయాలని తద్వారా మహిళలకు రక్షణ, వారి సమానమైన పని వేతనం పనిలో సమానత్వ హక్కు కలుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్కే షహనాస్, సఖి స్టాప్ కేస్ వర్కర్ శారద మెడికల్ లీలావతి డిఆర్‌డిఏ నుంచి కామాక్షి, కె.వెంకటేశ్వర్లు డీజీఎంఐ ఏపిఎం సూరిబాబు అధ్యక్షులు లీలావతి, ఉపాధ్యక్షులు మరియా కార్యదర్శి మాధురి, పొదుపు గ్రూప్ లీడర్స్ పాల్గొన్నారు.

## వేదగిరిపై గోవింద నామ సంకీర్తన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శనివారం నాడు గురుపాధుఖ పీఠం నెల్లూరు వారిచే 24 గంటలు అఖండ గోవింద నామ సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులుచే గణపతి పూజ, జ్యోతి ప్రజ్వలన అనంతరం బృందం వారిచే హనుమాన్ చాలీసా తో ప్రారంభం అయ్యి అఖండ గోవింద నామ సంకీర్తన కార్యక్రమం కొనసాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి గురుపాధుఖ పీఠం బృందం వారిని అబినందించి వారికి స్వామి, అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ గోదాదేవి భజనా మండలి మహిళలచే ఏర్పాటు చేసిన కోలాటం భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## పరిపాలన సౌలభ్య దృష్ట్యా పట్టణ ప్రణాళిక విభాగంలో భారీ మార్పులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో పరిపాలన సౌలభ్య దృష్ట్యా భారీ మార్పులకు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, శనివారం వివిధ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.వేణుకి రూరల్ నియోజకవర్గం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఇన్‌చార్జ్ బాధ్యతలను కల్పిస్తూ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ బాబుకు అర్బన్ నియోజకవర్గ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా అదనపు బాధ్యతలను కల్పిస్తూ, పట్టణ ప్రణాళిక విభాగంలోని వివిధ సచివాలయాల యందు పనిచేయుచున్న వార్డు ప్లానింగ్ కార్యదర్శులకు కూడా భారీ సంఖ్యలో అంతర్గత బదిలీలు కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు.

## వైసీపీ సిటీ ఇన్‌చార్జ్‌ని కలిసిన నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్‌లోని వైసీపీ సిటీ కార్యాలయంలో లివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని శనివారం 42 డివిజన్ వైసీపీ ముఖ్య నాయకులు అబ్దుల్ మస్తాన్ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరం సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని వారికి సూచించారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారికి పిలుపునిచ్చారు.

## 19 అడుగులకు చేరిన నీటిమట్టం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం నీటిమట్టం 19 అడుగులకు చేరినట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి శనివారం తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైతట్టు ప్రాంతాల నుంచి 600 క్యూసెక్కుల వరద ప్రవాహం జలాశయానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో అయ్యప్ప మాలధారులు శనివారం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా మెయిన్ బజార్, గండిపాళెం మార్గం, బాలాజీనగర్, యాదవపాళెం, సినిమాహాలు వీధి, సుదబావివిధి తదితర ప్రాంతాల్లో మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల నడుమ స్వామివారి గ్రామోత్సవాన్ని చేపట్టారు. భక్తులు స్వామివారి వాహనం వెంట వారు కడవతో నీరు పోసి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## టైం స్కేల్ ఎన్ఎంఆర్ సిబ్బందికి రెగ్యులర్ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో టైం స్కేల్ ఎన్ఎంఆర్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు సిబ్బందికి రెగ్యులర్ పోస్టింగ్ హెూదా కల్పిస్తూ జీవో నెంబర్ 212 ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. సదరు ఉత్తర్వుల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ జంషీద్ అహ్మద్, వేణుగోపాలరావు, సుధాకర్ రెడ్డి, ఎం.అజంత, గౌస్ బాషా లకు ఇంజినీరింగ్ విభాగం నందు రెగ్యులర్ పోస్టింగులు ఇస్తూ నగరపాలక సంస్థ కమీషనర్ ఎం.సూర్యతేజ ఉత్తర్వులు జారీ చేసినారు.

## జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణితో కొండ్రెడ్డి భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ మేరకు శనివారం నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ సమీపంలోని కాకాని నివాసంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి నాయకులు రాజకీయ, పార్టీ అంశాలపైన కొద్దిసేపు చర్చించారు.

## దినేష్ రెడ్డిని కలిసిన పాటూరు వార్డ్ మెంబర్

**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ పోట్ల ప్రసాద్ పోల్లంరెడ్డి దినేష్‌రెడ్డికి ఇటీవలకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు నామినేటెడ్ పదవులు లభించడం జరిగింది. దానిలో భాగంగా ఇటీవల పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి ఏపీ ఎన్విరాన్మెంటల్ చైర్మన్ పదవి లభించడం జరిగింది. దానిలో భాగంగా శనివారం పాటూరు వార్డ్ మెంబర్ పోట్ల ప్రసాద్ ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీఎస్‌యూలో ముగిసిన విద్యార్థి ప్రవేశోత్సవ కార్యక్రమం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణం లోని అబ్దుల్ కలాం భవనంలో, విద్యార్థుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి ప్రవేశోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులను ప్రోత్సహిస్తూ విశేషంగా ప్రసంగించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత గౌరవ అతిథిగా కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. కార్యక్రమంలో విద్యార్థుల కోసం నిర్వహించిన స్పాట్ పెయింటింగ్, ఏకపాత్రాభినయం, పాటల పోటీలు, మోనో యాక్షన్, మెహందీ, సోలో డాన్స్, గ్రూప్ డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. 'విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైన వేదికగా నిలుస్తాయి. విద్యారంగంతో పాటు కళ, సాంస్కృతిక రంగాల్లో తమ ఆసక్తిని అభివృద్ధి చేసుకోవడం ద్వారా సమగ్ర అభ్యున్నతి సాధించవచ్చు. విశ్వవిద్యాలయం అందించిన వనరులను సద్వినియోగం చేసుకుని, అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి' అని ఉద్బోధించారు. తరువాత రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. 'విద్యార్థుల శ్రేయస్సు కోసం విశ్వవిద్యాలయం నిరంతరం పాటుపడుతోంది. ఇలాంటి కార్యక్రమాలు వారి నైపుణ్యాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయి' అని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హను మారెడ్డి, విశ్వవిద్యాలయ కావలి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ జి.మేరీ సందీప, డాక్టర్ టి. విమల, డాక్టర్ పీబీ సుచరిత, డాక్టర్ ఎస్‌బీ సాయినాథ్ ఇతర ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### ఏరియా ఆసుపత్రి మౌలిక వసతులకు


# రూ.57లక్షల నిధులు మంజూరు : ఎమ్మెల్యే ఇంటూరి



### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే లక్ష్యం

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పన కోసం రూ.57లక్షల నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులను ఆసుపత్రిలో అవసరమైన పనులకు వినియోగించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు విడుదల కాక ప్రజలకు సరైన వైద్య సేవలు అందలేదని విమర్శించారు. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు శనివారం సాయంత్రం కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేకి హాస్పిటల్స్ సూపరింటెంట్ శకుంతలా దేవి, డాక్టర్లు, సిబ్బంది స్వాగతం పలికారు. కందుకూరు పట్టణానికి చెందిన బొగ్గవరపు నరసింహులు సహాయంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి పరిసర ప్రాంతాల పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని డాక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య విషయంలో ఎంత ఖర్చు పెట్టానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆస్పత్రి నుంచి ప్రజలకు అందించాల్సిన జనన మరణ ధ్రువీకరణ పత్రాల్లో ఎటువంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని డాక్టర్లకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెంట్ శకుంతలదేవి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గద్దం మాలకొండయ్య శిగా తిరుపాలు, ముప్పవ్వల భూషయ్య, వంకాయలపాటి మీనాకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, డాక్టర్లు ఇంద్రాణి, వెంకట్ రెడ్డి, కళ్యాణ్, ఇతర డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి ప్రగతికి మెట్లు..



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం రేబాల పీఆర్ఎం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ భాగ్యలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ శివరామకృష్ణారెడ్డి, ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులురెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ హరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయుడు యానాదయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధిపై చర్చించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపిస్తే సరిపోదని ఎలా చదువుతున్నాడో తల్లిదండ్రులు గమనించుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో చర్చించి పాఠశాలను అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మస్తాన్ సుధాకర్, వార్డ్ మెంబర్లు హరి ప్రసాద్ రెడ్డి, అన్వర్ బాషా, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి విచ్చేసి విద్యార్థినీల తల్లిదండ్రులతో, విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇక్కడ చదువుకున్న విద్యార్థినులు ఈరోజు మరెన్నో ఉన్నత పదవులలో ఉన్నారని అలాగే పిల్లలందరూ కూడా బాగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు మీరు బాగా చదువుకొని, మంచి పేరు తీసుకుని రావాలని, జీవితంలో మీరు ఉన్నత సాయి శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. అనంతరం మనబడి మాస పత్రికను ఆవిష్కరించి ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ సంతోష్ రెడ్డి, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, స్కూల్ హెడ్మాస్టర్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన పోలంరెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన టీడీపీ నేత సమివుల్లా టీడీపీ సీనియర్ నేత దొడ్ల కోదండరామిరెడ్డి తండ్రి నరసింహారెడ్డి ఇటీవల చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర్, షబ్బీర్, బాబు, సుభాని, రియాజ్ రహమాత్, ఉస్మాన్, షఫీ, కొండయ్య, ప్రభాకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లింపుకు ఉత్తర్వులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ.చెన్నారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33 శాతం పంట నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాలను తయారు చేయడం జరుగుతుందన్నారు. వీఆర్వో, సర్వేయరు. వీఏఏల ఆధ్వర్యంలో దెబ్బతిన్న పంటలను సందర్శించి నివేదికలను తయారు చేస్తామన్నారు. ఇటీవల విత్తిన శనగ పంట నష్టపోయిన రైతులకు తిరిగి విత్తు కొనేందుకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేయడం జరుగ తుందన్నారు. అవసరమైన ఇండెంట్ ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతుల జాబితాలను రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు.

### తల్లిదండ్రులు, గురువుల కృషితోనే..

# విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

- సొంత నిధులతో బ్యాగులు పంపిణీ చేపడతాను
- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరాలు
- గురుకుల పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, ఇష్టంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. శనివారం ఆయన బోగోలు మండలం కప్పరాల తిప్పలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువుల కృషితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఉందని అన్నారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అనుసంధానం చేయడమే మంత్రి లోకేష్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశాల వల్ల విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకుని ఎవరి కాళ్ల మీద వారు నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి రావాలన్నారు. పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రదర్శన చూపి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించి కావలి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ సమన్వయంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడపాలన్నారు. వచ్చే సంవత్సరం కావలి నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థికి సొంత నిధులతో బ్యాగులు అందచేస్తానని తెలిపారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తన వంతు హాయ్ సకారాలు స్థాయిలో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, మాధవరావు, అన్నంగి ఆదిశేషయ్య, సుధాకర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- నాణ్యమైన విద్య ఉన్నత ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం
- మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నందు శనివారం జరిగిన మెగా పేరెంట్స్ – టీచర్స్ ఆత్మీయ సమావేశంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు, టీచర్స్‌తో కలిసి ఎమ్మెల్యే గారు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం మంచి వాతావరణంలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అనుసంధానం చేసే విధంగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు విద్య చెప్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థులకు రుచికరమైన భోజనం పుస్తకాలు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. చదువు అనేది అన్నిటికంటే పెద్ద ఆస్తి పిల్లలు బాగా చదువుకునేలా అటు టీచర్లు ఇటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సాధించి తమ పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని కోరారు. నారా లోకేష్‌కి ఆలోచనలకు అనుగుణంగా కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని సత్కరించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి కోరిక మేరకు సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీచర్స్‌తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, మోడల్ స్కూల్ చైర్మన్ తాడితోటి ప్రభాకర్, ఎమ్మార్వో లావణ్య ఎంపీడీవో విజయ, గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగారావు ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఇతర అధికారులు కూటమి నేతలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తెదేపా హయాంలోనే గ్రామీణ రోడ్లు అభివృద్ధి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హయాంలోని గ్రామీణ రోడ్లు అభివృద్ధి సాధ్యమని జలదంకి టీడీపీ నాయకులు గంటా అశోక్ స్పష్టం చేశారు. స్థానిక జలదంకి లోని ఎస్సీ కాలనీలో 12లక్షల రూపాయల వ్యయంతో 250 మీటర్లతో నీవిడిలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు గంట అశోక్ అటహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పరిపాలన సాగిస్తుందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీల కూటమి త్రయంతో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి దిశగా పయనిస్తుందని హర్ష వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం మెట్ట ప్రాంత అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ప్రతి గ్రామంలో కూడా సీసీ రోడ్లు వేయాలని ఇప్పటికే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు జారీ చేయడం మంచి పరిణామం అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట సుబ్బా నాయుడు, వద్దే హరికృష్ణ, వంశి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### కొండనాలుక ఒక ముందే ఇస్తే ఉన్న నాలుక ఊడినట్లుంది

# అండర్ పాస్ బ్రిడ్జి పరిస్థితికి రైల్వే శాఖ స్పందన

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం మజాల తపా తోపు అండర్ పాస్ బ్రిడ్జి నీటితో నుండి దుర్గంధ భరితంగా ఉన్నదని ఆరవ తేదీ సూర్య దినపత్రికలో ప్రచురించిన కారణంగా



రైల్వే శాఖ అధికారులు స్పందించి మోటార్ల సహాయంతో నీటిని తీసివేయడంవేయడం జరిగిం దని రైతుల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సురేం దర్‌రెడ్డి, పొన్నూరు చంద్ర, సురేష్, కంభం పాటి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తల్లిదండ్రుల నుంచి సహకారం కావాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక దశలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులు లేనని వారి నుంచి ప్రేమ అభిమానం వారికి కావాలని పలువురు వక్తలు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని మండలంలోని 15 పంచాయతీలో ఉన్న అన్ని పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు రంగువల్లి, వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. తల్లిదండ్రుల నుంచి పూర్తి సహకారం ఉన్నప్పుడు విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతలమవుతుందని గుర్తు చేశారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో అంతర కళాశాలల అథ్లెటిక్ మీట్ ఫలితాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర కళాశాలల అథ్లెటిక్ మీట్ డిసెంబరు 6, 7 తేదీలలో నిర్వహించబడిన పోటీలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం.మహేష్ బాబు ఫైనల్ బీఏ 18 పాయింట్స్‌తో పురుషుల ఇండివిద్యువల్ ఛాంపియన్, వాయల అపర్ణ ఫస్ట్ బీఎస్సీ 25 పాయింట్లతో ఉమెన్ ఇండివిద్యువల్ ఛాంపియన్ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఓవరాల్ పురుషుల స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 80 పాయింట్లతో, 53 పాయింట్లతో మహిళల ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ జవహర్ భారతి కళాశాల సాధించినది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను పీడీ ప్రసాద్ రెడ్డిలను విశ్వోదయ రెక్టార్ డి.వినయ్ కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి అభినందించారు. వీటితో పాటు పురుషులు గేమ్స్ చాంపియన్ షిప్ 105 పాయింట్లలతో, మహిళ గేమ్స్ ఛాంపియన్షిప్ 60 పాయింట్లతో జవహర్ భారతి డిగ్రీ కళాశాల విక్రమ సింహపురి యూనివర్సిటీ స్పోర్ట్స్, గేమ్సలలో అందించే నాలుగు ఛాంపియన్షిప్‌లను ఈ సంవత్సరము డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాధించి అగ్రస్థానంలో నిలిపారు. ఈ కార్ర్యమంలో కళాశాల ప్రిన్సిపాల్, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్.మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్ధికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 7మంది కుటుంబాల వారికి శనివారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 70వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయా కుటుంబాల వద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేలరూపాయలవంతున ఆర్ధిక సాయ మందించారు. గత 15నెలల క్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్య శాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందల మందికి ప్రతినిత్యంత ఉచితం అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంత నిధులతో నిర్మించారు. దాంతో పాటు ఆయన సామాజికసేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయల వంతున స్వంత నిధులు అందించేలా గత 8నెలలక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాస రధయాత్రా వాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 4వ వార్డు పరిధిలోని ముంగమూరి కృష్ణారెడ్డి కుటుంబాన్ని, 14వ వార్డు పరిధిలో షేక్ ఖాదర్‌బాషా కుటుంబాన్ని, 18వవార్డు పరిధిలోని షేక్‌జాకీర్ కుటుంబాన్ని, 19వ వార్డు పరిధిలోని చౌటూరు సుబ్బమ్మ కుటుంబాన్ని, 22వ వార్డులోని జక్కాయానాదయ్య కుటుంబాన్ని, చీకటి పెంచలమ్మ కుటుంబాన్ని, 23వవార్డులోని షేక్ బికారి కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్ధిక సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చర్చిలో కాండిల్ లైట్ సర్వీస్ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని సెంటినరీ తెలుగుబాప్టిస్ట్ చర్చిలో శనివారం కాండిల్ లైట్స్ సర్వీస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ నెల ప్రారంభమైన నాటి నుండి ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం కాండిల్ లైట్ సర్వీస్ కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాస్టర్ జెడిచంద్రపాల్, ప్రెసిడెంట్ యు.నర్శింహులు, కార్యదర్శి ఎన్.ప్రసాద్, సభ్యులు ఎస్.జాన్‌భాస్కర్, జయరావ్, విల్సన్ కుమార్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక బిజెపి నాయకులు కరటంపాటి సుధాకర్ సోదరుడు కరటంపాటి శ్రీనివాసులు-విజయలక్ష్మిల కుమారుడు రవితేజ-సుకన్యల వివాహం జరుగగా మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్ళూరి గిరి నాయుడు, కేతా వేణుగోపాల్‌రెడ్డి (ఎంపిపి), తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తు ప్రభుత్వ లక్ష్యం

### పండుగవాతావరణంలో పేరెంట్స్‌టీచర్స్‌డే : మంత్రి 'ఆనం'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యారంగంలో ప్రభుత్వం చేస్తున్న ప్రతి అడుగు, తీసుకుంటున్న ప్రతి చర్య బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకోసమేనని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను , ఆప్రాతంలోని ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులను, విద్యాకమిటీ సభ్యులను ఆహ్వానించి ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్, టీచర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరు కాగా ఆయనకు స్థానిక ఆర్‌డిఓ బి.పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన విద్యార్థులతో మమేకమై అందరితో మాట్లాడడంతోపాటు ఇటీవల ఆత్మకూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ నెట్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి పంజాబ్‌లో జరిగే పోటీలకు ఎంపికైన 168మంది విద్యార్థులకు తన సొంత నిధులతో



ఏర్పాటు చేసిన ట్రాక్ సూట్‌లను మంత్రి పంపిణీ చేశారు. రామనారాయణరెడ్డి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ పలు విషయాలను తెలుసుకున్నారు. విద్యాబోధన, క్రీడలు, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం, మౌళిక వసతులు తదితర అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకోసం అటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇటు విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబు ఆలోచనలతో రాష్ట్ర చరిత్రలోనే రికార్డుగా ఒకేరోజు 45వేల పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 404 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతుందని, అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయడంతోపాటు అర్హులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందన్నారు. తాను ప్రాథమిక స్థాయి నుండి ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసించి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ఆసక్తి చూపేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో సమస్యలను నిర్భయంగా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. తరచూ తల్లి ంద్రుల సమావేశాలు నిర్వహించాలన్నారు.

### గురుకుల పాఠశాలలో మంత్రి వరాల జల్లులు

ఆత్మకూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన టీచర్స్ పేరెంట్స్ డే కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అతిథిగా పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని సోమశిల, ఆదూరుపల్లి, ఆత్మకూరులో గురుకుల పాఠశాలలను గతంలో ఏర్పాటు చేశామన్నారు. మెట్టప్రాంతమైన ఆత్మకూరులో అభివద్ధి జరగాలంటే విద్యతోనే సాధ్యమన్న లక్ష్యంగా తాను అనేక విద్యాసంస్థలు నెలకొల్పేందుకు కృషి చేశానన్నారు. గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజీవరకు



స్థాయిని పెంచేలా కృషి చేస్తానని, వచ్చే ఏడాదిలోపు ప్రహరీగోడ ఏర్పాటు చేయిస్తానని, తాగునీటి సమస్య పరిష్కారానికి దాతల సహకారంతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తానని, సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేయిస్తానని, 15కంప్యూటర్లను అందిస్తానని, వెయిటింగ్ హాల్, టాయిలెట్‌ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రెజ్లింగ్ పోటీలో గోల్డ్‌మెడల్ సాధించిన బట్టేపాడు హైస్కూల్ విద్యార్థిని అర్చనను మంత్రి సత్కరించి అభినందించారు. ఎంపిటిసి సభ్యులు డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి సమకూర్చిన ఆర్ధికసాయాన్ని మంత్రి ఆవిద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విద్యారమ, డిప్యూటీ డిఇఓ జానకిరాం, హెచ్‌ఎంలు అనంతలక్ష్మి, కామేశ్వరి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్, ఎంఈఓ ఎం.జ్యోతి, టీడీపీ నాయకులు తాళ్ళూరి గిరి నాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, మలబంటి రాజశేఖర్, దగ్గుపాటి శివకోటారెడ్డి, గందళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, పాఠశాల విద్యాకమిటీల చైర్మన్‌లు, సభ్యులు, పలువురు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.